# సీతి

"బువ్వొండుకు తూనున్నానా. ఆడు రానేలేదు, ఇనుగు బాబూ ఈడితో" విసుక్కుంది సీతి

సీతి పనిచేసే చోటు. ఆరోజు కూతురు పుట్టినరోజు చేసుకున్న అమ్మగారు అర్ధరూపాయి డబ్బులు చేతిలో పెట్టి 'ఏమన్నా కొనుక్కోవే' అంది తాతను సంతోషపరుద్దామని గబగబా ఉరుకుపరుగులతో సరుకులు తెచ్చి వండుకుని కూర్చుంది.

'తాత ఎంతమంచోడు పిచ్చి తాత కాకపోతే తనను సొంత మనమరాల్లా చూసుకుంటాడు' గుడిసెలో ఉన్నంతసేపు 'బుల్లెమ్మోయ్ బుల్లెమ్మా బుల్లీ' అని ఒకటే కలవరించి పోతూవుంటాడు ఇన్నాళ్లు అడిమీద ఇంతఇది కలగలేదుకానీ నిన్న ఆడో సంగతి సెప్పగానే..

ఏ సంగతి అని మనసడిగిందానికి సీతి కొత్తపెళ్ళికూతుర్లా సిగ్గుపడింది 'నరసిమ్ములు నన్ను పెళ్ళాడతాడంట' సిగ్గుతో సంబరపడిపోతూ ముడుచుకున్న మల్లెమొగ్గే అయింది

'బలే అందంగా ఉంటాడు సినిమాలో నాగేస్రావులాగా' తలుచుకుని మరొక్కసారి ముచ్చటుగా సిగ్గుపడింది సీతి.

రాత్తిరి .'తాతా' అంటూవచ్చి 'పిల్లా తాతకు చుట్టంటియ్యాల నిప్పంటు ఇలా పడెయ్యి' అని తలుపుపక్క నిలబడి నన్ను సూత్తుంటే అప్ప ఎంతబాగున్నాడో.

అయినా ఈ తాత ఇంకా రాదేంది ఎపుడన్నా కల్లు పోయింతానన్నాడేమో ఎన్నిసార్లు ఒద్దని సెప్పినా మాట ఇనడు 'చత్తావురా తాక్కు' అని సెబితే 'నీకేం తెలుసు బుల్లి దానో మజా సొరగలోకపుదే దాన్లో, అయినా నువ్వు నాకెక్కడ దొరికావుసెప్పు ఇను మరి ఇలాగే కల్లు దాగి బయటి కొత్తే బయట కేర్ కేర్ మని ఏడుపినపడింది సూత్తే నువ్వు. ఏ యమ్మ కనిడిసి పెట్టిందో ఏ ఇంట్లో పెరగాల్సిన దానివో ఈడి దగ్గర బతుకుతుండావు' అంటే.

'తాతా ఆ మాటేగద అనొద్దన్నాది ఈ సారంటే ఉరేసుకు సత్తా' అంది సీతి.

ఆ మాటకి 'ఊరుకోయే బుల్లీ ఈ బతుక్కి నువ్వున్నావు నువ్వత్తమానూ సావు అన్న మాటంటే నేను సచ్చినంతొట్టు' అని అక్కున చేర్చుకునే తాత.

తాతను తలచుకుని గతంలోకి పరిగెత్తిన సీతి ఉడికన్నదిర్తే ఓయమ్మో అపశకునం అనుకుంది.

"పిల్లా, ఓ పిల్లా" ఎక్కడినుంచో పిలుపు.

ఇంకెవడు ఆ అంబోతుగాడే ఎల్లి ఎదవ

తలుపు మూంచి దూకుడుగా తీసి,

"పిల్లా" చేతులు నులుముకుంటూ అన్నాడు

"ఏరా" అంది విసుగ్గా

"మీ తాత ఆడ పడిపోయాడు. ఎవరో పట్టుకొట్టారు."

"ఏడ ఎల్లయ్యా" గాభరాగా వుంది సీతి గొంతు

"తాగి ఎవడితోనో దెబ్బలాడితే తన్ని తాటి తోపులో పడేశారాడ్ని. కలవరిత్తా వుండాడు నీ కోసం"

ఎనకా ముందూ చూడకుండా ఆడితో పరిగెత్తిందిసీతి పరిగెట్టిఅలిసిపోయి, "ఇంకేడ" అంది గాభరాగా ఏడుస్తూ

వెకిలి నవ్వు నవ్వుతూ "ఈ సరికింటి కెల్లుంటాడులేయే" అన్నాడు ఎల్లయ్య.

"దొంగెదవా, ఎంత పనేశావురా" పారిపోబోతున్న సీతిని బలవంతంగా చేతుల మధ్య ఇరికించుకున్నాడు

"నీకు పున్నెం వుంటాదిరా, ఒదల్రా, నరిసిమ్ములుగాడికి పెద్దానమయిపోనాన్రా నీకు దణ్ణమెడతాన్రా నీ కాళ్ళుచ్చుకుంటాన్రా నీ తోడ బుట్టిందాన్లాంటి దాన్రా" దీనంగా చేతులు జోడించి ప్రార్థించింది.

ఫలితం . పచ్చ పువ్వంటి ఆ

ద్వితీయ బహుమతి

(రూ. 25/-)

ఎస్. జ్యోతి

[బి ఎస్ సి.

మూడవ సంవత్సరం]

ఆర్ బి వి ఆర్ ఆర్

విమెన్సు కాలేజి,

నారాయణగూడ,

హైదరాబాదు.

వెన్నెల్లో ఎల్లయ్య చేసిన మోసానికి సీతి శీలం బలి అయిపోయింది

తను చెయ్యాల్సిన పని పూర్తి చేసుకుని బద్ధకంగా ఒళ్ళు విరుచుకుంటున్న ఎల్లయ్యను చూడగానే సీత మనస్సు ప్రతీకార జ్వాలతో బుసలు కొట్టింది.

"అమ్మో" అన్న అరుపు నురగలు క్రక్కుతూ మ్రానులా పడిపోయిన ఎల్లయ్య ప్రక్కగా ప్రాకిపోతున్న త్రాచును చూడగానే సీతి మనసు ఆనందంతో గంతులు వేసింది సంతోషంతో గోలచేసింది కాని ఎవరో చేసిన పాపంలో తనూ పాలు పంచుకుందన్న విషయం గుర్తుకు రాగానే మనస్సు దిగులు పడింది. తల భూమివైపుకు క్రుంగిపోయింది. దృఢ నిశ్చయంతో అడుగు తీసుకుంటూ చెఱువు గట్టు కేసి నడిచింది

## పోటీదార్లకు మనవి

"జ్యోతి" మాసపత్రిక నవంబరు సంచికనుంచి కళాశాలల విశ్వవిద్యాలయాల విద్యార్థినీ విద్యార్థుల నిమిత్తం "చిన్న చిన్న కథలపోటీ" నిర్వహిస్తున్నది దీనిలో పాల్గొనే వారు ఈ క్రింది నిబంధనలు పాటించ గోరుతున్నాము

1 కథలు జ్యోతి లో నాలుగు పేజీలకు మించరాదు

2 స్వకపోల కల్పిత మైన స్వతంత్ర రచనలే పంపించాలి

3 తమ పూర్తిపేరు చదువుతున్న తరగతి కాలేజీ లేక విశ్వవిద్యాలయం పేరుతో సహా పూర్తి చిరునామా జతపరచాలి

4 ప్రతినెల 1వ తేదీ వరకు అందిన రచనలనే ఆ పైనెల సంచికలో పోటీకి పరిగణిస్తాము

5 బహుమతి పొందని రచనలు త్రిప్పి పంపబడవు అందుచేత స్టాంపులు పంపించనవసరంలేదు రచనల విషయమై ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు

6 కవరు మీద జ్యోతి చిన్న చిన్న కథల పోటీకి అని స్పష్టంగా వ్రాయాలి

7 రచనలను పంపవలసిన చిరునామా ఎడిటర్ జ్యోతి సచిత్ర మాసపత్రిక విజయవాడ-2 •

8 రూ 50/- ప్రథమ బహుమతి రూ 25/-చొప్పున రెండు ద్వితీయ బహుమతులు

"బుల్లీ, బుల్లెమ్మా బుల్లెమ్మోయ్" తాత పిలువు దగ్గర్లో

తాతా అంటూ కౌగలించుకుంది చుట్టూ వాతావరణాన్ని ఎల్లిగాడి శవాన్ని సీతి ఏడుపునూ చూసిన తాత కంతా అర్థమయింది

తల్లి అడిగిత మోసం చేత్తా దనుకోలేదు అని ఓదార్చి ఇంటికి తీసుకెళ్ళాడు

కొన్నాళ్ళకి

సీతిపెళ్ళి నిశ్చయమైంది కాని సీతిమనసులో ఆనందంలేదు నవ్వు లేదు ఆ పెదవులమీద

అనుక్షణం గుర్తుకువచ్చి బాధిస్తూనేవుంది నాటి సంఘటన "నీకు కొత్తసీరట్టుకొచ్చా తలీ-" తాత మురిపెంగా చెప్పబోయాడు

తాత వైపు దీనంగా చూసింది సీతి

"బుల్లెమ్మా" తాతకేమి టో సందేహం ?

"నన్ను చమించు తాతా చేతులు జోడించింది

గన్నేరుపప్పుతిన్న సీతిప్రాణం ఎగిరిపోతూ వుంది

"తాతా తత తాతా

ఆఖరిమాటలు గాలిలోనే కలిసిపోయినయి తాత ఆరవప్రాణం ఆరిపోయింది వెన్నెముక విరిగిపోయింది నోటమాటరాని తాత గోడకు చేరబడి శూన్యంలోకి చూస్తూ వుండిపోయాడు పిచ్చివాడిలా

□□□